జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం, మే 28 2025 www.prajajyothinews.com పేజీలు :10

## దూరదర్శన్ ఆటపాట సీజన్-2 కుఎంపికైన జానపద గాయనిఆదిమల్ల మౌనిక


మిర్యాలగూడ, మే 27, ( ప్రజాజ్యోతి ): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన ఆదిమల్ల మౌనిక సంజీవ దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో ఈనెల 28 (బుధవారం) నుంచి ప్రారంభమయ్యే ఆటపాట సీజన్ -2 ఎపిసోడ్ కు ఎంపికయింది. డిగ్రీ విద్య నభ్యసించి, జానపద రంగంలో పీజీ చేస్తున్న మౌనిక కళ లపై తనకున్న మక్కువతో తెలంగాణ జానపద గాయనిగా, వివిధ ఈవెంట్లో సినిమా పాటలు ఆలపిస్తూ మంచి గాయనిగా రాణిస్తూ ఉంది. ప్రస్తుతం మౌనిక సంజీవ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జానపద





## జూన్ 3 నుండి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా
# రెవిన్యూ సదస్సులు


- ఇందిరమ్మ ఇండ్ల సామగ్రి కొనుగోలుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు
- నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పి డి ఆక్ట్ నమోదు
- వ్యవసాయ సీజన్ ముందే ప్రారంభమైనందున కార్యాచరణ ప్రణాళిక ముందుకు తీసుకురావాలి
-




నల్గొండ మే 27(ప్రజాజ్యోతి ప్రతినిధి): ధాన్యం సేకరణ ,వ్యవసాయ సీజన్ సంసిద్ధత ,భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి రెవెన్యూ మంత్రి పొరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ దాన్యం సేకరణ విజయవ ంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్లను, అధికారులను అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిం ని, మిగిలిపోయిన 10% ధాన్యం సేకర లో ఎలాంటి అపోహలకు

## నల్లగొండ డిఇఓ
# గుట్టురట్టు

- బయటపడ్డ బడి దొంగలు
- విధులకు డుమ్మా కొడుతున్న పంతుళ్లు
- డుమ్మా మాస్టర్ లకు అండగా డీఈవో
- పలు ఉద్యోగ సంఘాలు ఆగ్రహం
- పోలేపల్లి హెడ్ మాస్టర్ సామ్యా నాయక్ సస్పెండ్



## ధాన్యం బస్తాలు వేగవంతంగా తరలించాలి

- టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 27(ప్రజాజ్యోతి):ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకి వేగవంతంగా తరలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.మంగళవారం జిల్లా తేజస్ నంద్ లాల్ పవార్ జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం లోని ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని అలాగే తిమ్మాపురం - 1 ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపుతామని ఈ రోజు సాయంత్రం లోపు కాంటా వేసిన



## కోదాడ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చెయ్యండి. ఎమ్మెల్యే పద్మావతి

## దేశభక్తి పెంపొందించేలా సుందరీకరణ



**కోదాడ టౌన్, మే 27 ( ప్రజా జ్యోతి)** సూర్యాపేట జిల్లాలోనే వంద అడుగుల జాతీయ జెండా కోదాడ పట్టణంలో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత వాసుల అదృష్టమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రావు, ఐవీఓ తెలంగాణ రిప్రజెంటేటివ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వంద అడుగుల జాతీయ జెండా వద్ద సుందరీ కరణ పనులు పూర్తి కావడంతో, నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సుమారు నాలుగు లక్షల ఖర్చుతో జండా ఆవరణంలో సుందరీకరణ పనులు చేయించామని, ఈ కార్యక్రమం కోసం ఆర్థిక సాయం చేసిన దాతలకు ధన్యవాదాలు ఆయన అన్నారు. దేశభక్తి పెంపొందించేలా జాతీయ రంగులతో సుందరీకరణ పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పుర మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, డిస్ట్రిక్ట్ ఫైనాన్స్ ట్రెజరీ రమేష్ బాబు, డిస్ట్రిక్ ట్రెజరర్ వెంకన్న, జనరల్ సెక్రెటరీ ఉపేందర్, సత్తిబాబు, వెంకన్న, గోపి, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు



**హాలియా,మే27(ప్రజా జ్యోతి)** అనుముల మండల పరిధిలోని నాయుడుపాలెం గ్రామంలో పబ్బతి ఆంజనేయ స్వామి 15 వ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.వేడుకలు 5 రోజులపాటు ఘనంగా నిర్వహించబడతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈనెల 26 నుండి 30 వ తేదీ వరకు మహా అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మొదటి రోజు మెగావత్ మంగ్యా నాయక్, రెండవ రోజు కేతావత్ నారాయణ, మూడవరోజు రమావత్ నందు, నాల్గవ రోజు డాక్టర్ ఆర్ టి ఎస్ నాయక్, ఐదవ రోజు పోరిక కాళిదాస్ కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎం.లక్ష్మణ్ నాయక్,ఎం. మోతిలాల్,ఎం.మంగ్యా నాయక్, కే .కిరణ్,కే.నారాయణ రెడ్డి, ఎం.లోక్య, ఆర్.సర్దార్ రాంబాబు, ఎం మంగ్యా ,శ్రీను,శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా..

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు జయశంకర్**

**కొండమల్లేపల్లి, మే 27(ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టియుడబ్ల్యూజే143 జిల్లా అధ్యక్షులు జయశంకర్ తెలిపారు. మంగళవారం కొండమల్లేపల్లిలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హైదరాబాదులో మే 31న ఏర్పాటు చేయబోయే జర్నలిస్టుల రజతోత్సవ సభని జర్నలిస్టు అందరూ కలిసి పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రజతోత్సవ సభ పోస్టర్ను ఆవిష్కరించారు జర్నలిస్టులు అందరూ ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు టీ యుడబ్ల్యూజే ఎల్లప్పుడూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం జర్నలిస్టు అధ్యక్షుడు అంజనేయులు యాదవ్ అన్యబోయిన మట్టయ్య, వీరస్వామి వెంకటరెడ్డి నరహరి సయ్యద్ పాష, గురుపాదం సురేష్ నవీన్ మరియు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

## తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కి నివాళులు



**హాలియా,మే27 (ప్రజా జ్యోతి)** భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 61వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తొలి ప్రధానిగా భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,రాజా రమేష్ యాదవ్,కుందూరు రాజేందర్ రెడ్డి, మిట్టపల్లి వాసులు, సత్యనారాయణ రెడ్డి, తక్కెళ్ళపల్లి సైదులు,నామిని సుధాకర్, శివరామయ్య, చవ్వాకుల రాజు, కుందూరు వెంకటరెడ్డి,వర్కాల మల్లారెడ్డి,నరేందర్ రావు,కత్తి వెంకట్ రెడ్డి,శ్రీను,నాగార్జున రెడ్డి, లింగాల మహేష్,ఆనంద్,జటావత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీలు విక్రయించారో... కఠిన చర్యలు తప్పవు

**- పట్టణంలోని పలు ఎరువులు,విత్తనాల దుకాణాలలో పోలీస్, వ్యవసాయ శాఖ అధికారుల ఉమ్మడి తనిఖీలు**




**మిర్యాలగూడ, మే 27,( ప్రజాజ్యోతి ):** నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులు తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారంమిర్యాలగూడ పట్టణము, రూరల్ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పలు విత్తనాల షాపులు, మరియు ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ తోపాటువన్ టౌన్ సిఐ మోతి రామ్, టూ టౌన్ సిఐ రాంనర్సయ్య, రూరల్ ఎస్సై లక్ష్మయ్య, సిబ్బంది సంయుక్త నిర్వహణలో తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో రికార్డులను, బిల్ బుక్ లు, ఇన్వాయిస్ లను తనిఖీ చేశారు.నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తనిఖీలు చేపడతారని తెలిపారు. ఎవరైనా విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్స్ తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. బిల్ బుక్కులు రికార్డులు స్టాక్ రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహించాలని, ఎమ్మార్పీకి మించి విక్రయించరాదని, ప్రతి రైతుకు కొనుగోలు చేసిన వాటికి బిల్లులు సక్రమంగా ఇవ్వాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి,ఇంచార్జ్ మిర్యాలగూడ సహాయ వ్యవసాయ సంచాలకులు సైదా నాయక్ దుకాణదారులను ఆదేశించారు . కాగా మొక్కుబడిగా జరిగే ఈ తనిఖీలతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారి తనిఖీలు జరిగిన తర్వాతనే అనేకచోట్ల నకిలీలు వెలుగు చూసిన సంఘటనలు బయటపడినట్లు అనేక వార్తలు గతంలో వెలుగు చూశామని రైతులు అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులే కొందరు వారి కుటుంబ సభ్యులతో, బినామీలతో అనేక షాపులు నిర్వహిస్తున్న తరుణంలో ఈ మొక్కు బడి తనిఖీలతో లాభమేమి జరుగుతుందని రైతులు కొందరు పెదవి విరుస్తున్నారు.

# రైతులకు వెంటనే విద్యుత్ సామాగ్రి అందజేయాలంటూ ట్రాన్స్కో ఆఫీస్ ముందు ఆందోళన



**మిర్యాలగూడ, మే 27,( ప్రజాజ్యోతి ):** వ్యవసాయానికి అవసరమైన మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు మంజూరైనప్పటికీ విద్యుత్ సామాగ్రి అందించకపోవడంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలంటూ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ట్రాన్స్కో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించా రు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సీజన్లో వ్యవసాయానికి మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉందని రైతులు డీడీలు కట్టి ఎదురుచూస్తున్నారని గత యాసంగి సీజన్ పూర్తయి ఇప్పుడు వానకాలం సీజన్ మొదలైందని అయినా ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్లు మోటర్లు బిగించలేదనిఆరోపించారు. ముఖ్యంగా నల్గొండ స్టోర్లో విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. డీడీలు కట్టి, మంజూరై , వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ మెటీరియల్ లేక విద్యుత్ పనులు ప్రారంభం కావడం లేదన్నారు. ఇదేమిటిని అధికారులను ప్రశ్నిస్తే కాంట్రాక్టర్లను అడగాలని సూచిస్తున్నారని, కాంట్రాక్టర్లును అడిగితే అధికారులు మెటీరియల్ ఇవ్వడం లేదనిసమాధానం చెబుతున్నారని దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఓఆర్సి కింద దరఖాస్తు చేసుకున్న పోల్స్ ఇవ్వడం లేదని ఆరోపించారు. తక్షణమే విద్యుత్ మెటీరియల్ అందించి రైతులకు కరెంట్ ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి గోవర్ధన సైదమ్మ కొన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, నాగులు హుస్సేన్, చౌగాని వెంకన్న, నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల్లో అంతరాలు పోవాలంటే... ప్రభుత్వ బడులు బలోపేతం కావాలి



**- మిర్యాలగూడకు చేరిన ప్రచార జాత లో**

**- మాజీ ఎమ్మెల్సీ, పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**మిర్యాలగూడ, మే 27,( ప్రజాజ్యోతి ):** చదువుల్లో అంతరాలు పోవాలంటే సర్కారు బడులు బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వం కృషి చేయాలని, ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించాలని కోరుతూ తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత మంగళవారం మిర్యాలగూడ కు చేరుకుంది. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సభలో మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూతరగతికి ఒక గది ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతంలో పాఠశాలలన్నీ రీ ఆర్గనైజ్ చేయాలన్నారు. ఇతర ఆవాసాల నుండి బడికి రావాల్సిన విద్యార్థుల కొరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు పది శాతంకేటాయించాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటుకు కేంద్రం 5వేల కోట్లు ప్రత్యేక గ్రాంట్లు ఇవ్వాలన్నారు. క్రమంగా అంతరాలు లేని బడులను అభివృద్ధి చేసి ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో ఒకే తరగతి గదిలో చదువుకునే పరిస్థితిలు కల్పించాలన్నారు. పౌర సమాజం మేల్కొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కు సహకరించాలని కోరారు. ఈ జాతకు ఆయా ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి.ఈ కార్యక్రమంలో టీపీఎస్సీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఆర్ ధనమూర్తి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి జిల్లా అధ్యక్షుడు బి శ్రీనివాస్ చారి జిల్లా కార్యదర్శులు ఎం శ్రీనివాస్ రెడ్డి, ఏ. చిన్న వెంకన్న, జి. వేదశ్రీ, టాప్రా నాయకులు పి. రమణారెడ్డి, పి సత్యనారాయణ రావు, ఎల్. మాధవరెడ్డి, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రామయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**కోదాడ టౌన్, మే 27 (ప్రజా జ్యోతి):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండలానికీ సీఎం రిలీఫ్ ఫండ్ 49, కళ్యాణ లక్ష్మి 5 చెక్కులు మంజూరైనట్లుగా తెలిపారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం ప్రసన్నకు మంజూరైన చెక్కును మంగళవారం ఆయన మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... ఒక రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు... అవినీతి రహిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మీ పథకాన్ని ప్ర వేశపెట్టి అమలు పరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చి న హామీలను నెరవేరుస్తుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారథ్యంలో అనంతగిరి మండలం ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పూర్తిస్థాయిలో రహదారులు నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. కోట్ల రూపాయల నిధులతో మండల ాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, బుర్ర పుల్లారెడ్డి, బాబు నాయక్, దేగ కొండయ్య, గుర్రం వెంకటరెడ్డి, బుర్ర నరసింహారెడ్డి, రవి, ధరావత్ సైదులు, మట్టపల్లి రామకోటయ్య, కిరణ్ రెడ్డి, షేక్ దస్తగిరి, వీరన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమస్య తక్షణమే పరిష్కారం చేసిన, శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు: మే. 27. (ప్రజా జ్యోతి) న్యూస్..** మండలం పరిధిలో నీ పోలీస్ స్టేషన్ పక్కన దుబ్బ కాలువ రోడ్డు చాలా కాలంగా గుంతలమయంగా మారింది ఇటీవల ఇంటిగ్రేటెడ్ స్కూలు స్థల పరిశీలనకోసం అటువైపు వెళ్లిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు గుంతల మయమైన రోడ్డుపై ప్రజలు ఇబ్బంది పడుతున్న తీరును చూసి వెంటనే అధికారులను పిలిపించి గుంతలు పూడ్చి రోడ్డు వేయాలని అధికారులకు ఆదేశించారు ఆదేశాల మేరకు అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేస్తున్నారు దీంతో కొన్ని సంవత్సరాల నుండి దుబకాలువకు వెళ్లే ప్రయాణికులతో పాటు లక్ష్మీదేవి గూడెం మునుగోడు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ధాన్యం బస్తాలు వేగవంతంగా తరలించాలి

**- టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 27(ప్రజాజ్యోతి):** ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకి వేగవంతంగా తరలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా తేజస్ నంద్ లాల్ పవార్ జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం లోని ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని అలాగే తిమ్మాపురం – 1 ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపుతామని ఈ రోజు సాయంత్రం లోపు కాంటా వేసిన బస్తాలను మిల్లులకి తరలించాలని సూచించారు. ఆకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాలలో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. జాజి రెడ్డిగూడెం మండల కేంద్రం ఐకేపీ నుండి 8000 క్వింటాలు, తిమ్మాపురం –1 నుండి 16950 క్వింటాలు ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట సివిల్ సప్లై కార్పొరేషన్ డియం ప్రసాద్, తహసీల్దార్ యాదగిరి, ఎంపిడిఓ గోపి, సంఘం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలకు దూరంగా ఇందిరమ్మ ఇళ్ల జాబితా

**పూర్తిగా రాజకీయ కోణంలోనే ఇందిరమ్మ ఇండ్ల జాబితా**

**ఎమ్మెల్యే ఆదేశాలు పక్కకుపెట్టి... సొంత ఏజెండాతో స్థానిక నాయకులు**

**అసలైన నిరుపేదలకి ఇండ్లు కేటాహించాలి**



**నాంపల్లి, మే,27(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పధకం అర్హులైన నిరుపేదలకు అందకుండా ప్రభుత్వ లక్ష్యాలకు దూరంగా పూర్తిగా రాజకీయ కోణంలోకి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనలు సైతం తుంగలో తొక్కుతూ లోకల్ లీడర్ లు సొంతంగా ఎంపిక జరిగిందన్నారు. ఇటీవల ప్రతి గ్రామంలో అధికారులు నామ మాత్రంగా సర్వే నిర్వహించి ఆమోద ముద్ర వేశారు. జాబితాలో వచ్చిన లబ్ధిదారుల పేర్లను మార్చినట్టు సమాచారం. మండల అధికారి కూడా ఇందిరమ్మ ఇండ్ల జాబితాను రహస్యంగా ఉంచడం వెనుక మండల వ్యాప్తంగా తీవ్రంగా చర్చ జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించి గ్రామ సభలు నిర్వహించి అసలైన నిరుపేదలకు ఇళ్లు లేనివారికి కేటాహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకి శ్రీకారం చూడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు పంగ ఈశ్వర్, బీజేవైఎం నాయకులు తిప్పని శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన నాగం వర్షిత్ రెడ్డి

**అండర్ పాస్ లు ఏర్పాటు చేయాలి**



**చిట్యాల మే 27(ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు కొనసాగుతుండగా నల్లగొండ నుండి హైదరాబాద్ వెళ్తున్న నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి వెళుతుండగా కాసేపు ఆగి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ తో కలిసి వేగవంతంగా జరుగుతున్న పనుల ను చూసి అనంతరం అధికారులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ అండర్ పాస్ నిర్మాణం ఏర్పాటు చేయాలని తెలిపారు ఆయనకిచ్చిన హామీ ఏమైంది అధికారులు అడిగారు అండర్ పాస్ ఎలా ఏర్పాటు చేస్తారని ఇక్కడ చూస్తే శరవేగంగా ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయని మీరు పనులు కొనసాగిస్తూ మరి అండర్పాస్ బస్టాండ్ వద్ద ఎలా ఇస్తారు అని మాట్లాడడంతో అధికారులు ఆర్వో, పిడి మాట్లాడుతూ మేము కాంట్రాక్టర్లతో డిజైన్ మార్చే విషయం పై మాట్లాడడం జరుగుతున్నది రెండు మూడు రోజుల్లో డిజైన్ మార్చి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తామని తప్పనిసరిగా రెండు అండర్ పాసులు ఇస్తామని అధికారులు తెలియజేయడం జరిగినది వివరాలు తెలుసుకున్న వారిలో చిట్యాల పట్టణా బిజెపి నాయకులు భానుక కందాటి చంద్రారెడ్డి

## వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి




**చిట్యాల మే 27(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలంలో సుంకేనపల్లి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, శివనేనిగూడెం, ఉరుమడ్ల గ్రామాలలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులలో ఆయా గ్రామాల ఏఈఓ లతోపాటు మండల వ్యవసాయ అధికారి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సుంకెనపల్లి, ఆరెగూడెం గ్రామాలలో ఎంఎఓ రైతుల తో మాట్లాడుతూ వరి పంట సాగు చేస్తున్న రైతులు వర్షాభావ పరిస్థితులు, ఎండిపోయిన బోర్లచే దిగుబడులు రాక కష్టపడుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి పెట్టాలని సూచించారు. రైతులు కంది జొన్న వేరుశనగ శనగ ఆముదము పొద్దుతిరుగుడు,తృణ ధాన్యాలు వంటి పంటలతో అధిక లాభాలు వస్తాయని, ఈ ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు వ్యవసాయ శాఖ అందుబాటులోకి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు(పీఎం కిసాన్) రైతు గుర్తింపు నెంబర్ ఉన్న రైతుకు మాత్రమే వస్తాయని పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు రైతు గుర్తింపు నెంబర్ ను పొందడానికి సంబంధిత ఏఈఓ సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ లు వీణ కుమారి, కృష్ణకుమారి, వాసుదేవ్, మనీషా, శశాంక, రైతులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీస్ లు రైడ్

**- ఆరుగురు పై కేసు నమోదు**



**పాలక వీడు, మే 27(ప్రజా జ్యోతి):** పాలకవీడు మండలం, రాఘవపురం గ్రామం లో మాతంగి ప్రేమ్ కుమార్ ఇంటిలో ఆరుగురు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుచున్నారన్న సమాచారం మేరకు పాలకవీడు ఎస్ ఐ లక్ష్మి నర్సయ్య తన సిబ్బంది తో వెళ్ళి, మాతంగి ప్రేమ్ కుమార్ ఇంటి ని రైడ్ చేయగా, ఇంటి యజమాని మాతంగి ప్రేమ్ కుమార్, పెరబోయిన వెంకన్న, భూక్య నాగ, పల్లా రవి, అవిరబోయిన వీరయ్య, అజ్మీర శంకర్ లు డబ్బులు పెట్టి పేకాట ఆడుచుండగా అదుపులోనికి తీసుకొని, వారు పేకాట లో పెట్టిన డబ్బులు రూ. 21,200/-, పేకముక్కలు లను స్వాదీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# జవహర్ లాల్ నెహ్రు వర్ధంతి

**- కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**



**మునుగోడు: మే. 27. (ప్రజా జ్యోతి) న్యూస్..** మండలం కేంద్రంలో నీ స్వతంత్ర సమరయోధుడు తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల బహుకరించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్,మాజీ ఎంపీటీసీ జిట్టగోని యాదయ్య, మాజీ కో ఆప్షన్ ఎండి అన్వర్, మాజీ సర్పంచ్ పంతంగి స్వామి, కాంగ్రెస్ నాయకులు పాలకూరి యాదయ్య, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,కాంగ్రెస్ నాయకులు,బండారి మల్లేష్,కాంగ్రెస్ యువజన నాయకులు జంగిల్ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ముచ్చపోతుల నర్సింహా, తీగల స్వామి కటుకూరి మహేష్,వరికుపల వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి విచ్చేయుచున్న మంత్రులు

**చిట్యాల మే 27(ప్రజా జ్యోతి)** నేడు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి, అలాగే నూతనంగా నిర్మించబడిన దుకాణ సముదాయాన్ని ప్రారంభించడానికి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సినిమా ఆటోగ్రఫీ రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం విచ్చేస్తున్నారని చిట్యాల వ్యవసాయక మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య ప్రకటనలో తెలిపారు.

## దూరదర్శన్ ఆటపాట సీజన్-2 కుఎంపికైన జానపద గాయనిఆదిమల్ల మౌనిక



**మిర్యాలగూడ, మే 27, ( ప్రజాజ్యోతి ):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన ఆదిమల్ల మౌనిక సంజీవ దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో ఈనెల 28 (బుధవారం) నుంచి ప్రారంభమయ్యే ఆటపాట సీజన్ -2 ఎపిసోడ్ కు ఎంపికయింది. డిగ్రీ విద్య నభ్యసించి, జానపద రంగంలో పీజీ చేస్తున్న మౌనిక కళ లపై తనకున్న మక్కువతో తెలంగాణ జానపద గాయనిగా, వివిధ ఈవెంట్లో సినిమా పాటలు ఆలపిస్తూ మంచి గాయనిగా రాణిస్తూ ఉంది. ప్రస్తుతం మౌనిక సంజీవ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జానపద రంగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతూ టీవీలలో వచ్చే వివిధ కార్యక్రమాలలో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉంది. గతంలో మధుప్రియ నిర్వహించిన బతుకుబాట ప్రోగ్రాంలో ఎంపిక మంచి గాయనిగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా ఆది మల్ల మౌనిక మాట్లాడుతూ భవిష్యత్తులో ఒక మంచి సింగర్ గా గుర్తింపు పొందా లనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. దూరదర్శన్ ఆటపాట కార్యక్రమంలో సెలెక్ట్ అయినందుకు తెలంగాణ ఉద్యమ కళాకారులు, మిర్యాలగూడ కళావేదిక సభ్యులు మౌనిక ను అ భినందించారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవం పండగల జరపాలి

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎగ్జిబిషన్ ద్వారా తెలియజేయాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట కలెక్టరేట్,మే 27(ప్రజాజ్యోతి):** తెలంగాణ అవతరణ దినోత్సవం పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ నరసింహ,అదనపు కలెక్టర్ పి రాంబాబు లతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులతో రాష్ట్ర అవతరణ దినోత్సవం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా చేసిన సంక్షేమ పథకాలు,లబ్ధిదారులు వివరాలు 29వ తారీకు లోపు సిపిఓ కి అందజేయాలని సూచించారు.ప్రముఖులకు ఆహ్వానం, ప్రోటోకాల్,సీట్టింగ్ అరేంజ్మెంట్,స్వతంత్ర సమరయోధులకి సన్మానం లాంటి వాటిల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలు దేశ భక్తికి,తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినవిగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.డ్రింకింగ్ వాటర్ సూర్యాపేట మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేయాలని తెలిపారు.వేడుకలు జరిగే చోట హెల్త్ అండ్ మెడికల్ డిపార్ట్మెంట్ వారు మెడికల్ క్యాంపు కంప్లైంట్స్,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.రాజీవ్ యువ వికాసం,ఇందిరా మహిళా శక్తి,ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలకు సంబంధించిన ఉత్తర్వులు లబ్ధిదారులకు జూన్ రెండో తారీఖున అందజేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు .కలెక్టరేట్,డివిజన్ కార్యాలయాలు,మండల కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు లాంటి ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవం పండగ వాతావరణం లో జరిపేలా చూడాలని అధికారులకు సూచించారు.స్టాల్స్ లను శాఖల వారీగా ఏర్పాటు చేస్తూ తమ శాఖచే చేసిన కార్యక్రమాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా చూపించాలని తెలిపారు.తదుపరి జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి పరేడ్ గ్రౌండ్లో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాగ్ అఫ్ ఆనర్ లకి సంబందించి అన్ని ఏర్పాట్లు చూడాలని అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డికి సూచించారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్,డి ఆర్ డి ఓ వివి అప్పారావు,ఆర్డిఓ వేణుమాధవ్ సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,సిపిఓ కిషన్,డి ఈ ఓ అశోక్,డిపిఓ యాదగిరి, డి ఐ ఈ ఓ భాను నాయక్,సంక్షేమ అధికారులు దయానంద రాణి, శ్రీనివాస్ నాయక్, శంకర్,జగదీశ్వర్ రెడ్డి, పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు నిలబడాలి.. చదువుల్లో అంతరాలు పోవాలి

**- మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**



**హాలియా,మే27(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ బడులను కాపాడుకుంటూ అంతరాలు లేని సమాజం కోసం ప్రజలందరూ పాటుపడాలని మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక అధ్యక్షుడు నర్సిరెడ్డి అన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకునే లక్ష్యంగా పౌరస్ స్పందన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా జాత మంగళవారం హాలియాకు చేరుకుంది.ఈ సందర్భంగా హాలియా బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులు రోజురోజుకు జీర్ణావస్థకు చేరుకున్నాయని విద్యార్థుల శాతం తగ్గడంతో ప్రభుత్వం అట్టి బడులను మూసివేసేందుకు నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు .మూసివేత నిర్ణయాల్లో భాగంగా ఆయా సెంటర్లలో విద్యార్థుల శాతాన్ని బట్టి పెద్దబడులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా సెంటర్ స్కూల్స్ ఏర్పాటుతో విద్యార్థులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మూసివేత బడుల్లో ఆయా విద్యార్థుల శాతాన్ని బట్టి పాఠశాలలను కాపాడుకుంటూ సెంటర్ స్కూల్ ఏర్పాటు చేసి ప్రతి తరగతి గది ఏర్పాటు తోపాటు సబ్జెక్టు టీచర్లను అందుబాటులోకి ఉంచడం ద్వారా విద్యార్థులకు న్యాయం జరుగుతుం దన్నారు. సెంటర్ స్కూల్స్ వచ్చేందుకు మిగతా గ్రామాల్లోని విద్యార్థులకు ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.తద్వారా సెంటర్ స్కూల్స్ మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా పని చేయాలని కోరారు.కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాజు, మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, ఆయా మండలాల యుటిఎఫ్ బాధ్యులు బాణాల వెంకటేశ్వరరావు,మద్దెల ప్రసాద్, షరీఫ్,ప్రశాంత్ కుమార్,షాబుద్దీన్, సునీత,సరిత,వీరాసింగ్,విజయ్, పాల్ రెడ్డి,రవీందర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముస్లింలకు మంత్రివర్గంలో చోటు కల్పించి కాంగ్రెస్ చిత్తశుద్ధి చాటుకోవాలి

**- షేక్ మౌలాలి**

**మిర్యాలగూడ, మే 27,( ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధి సాధ్యపడుతుం దని ముస్లింల ఓట్లతో అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించి ముస్లిం మైనార్టీలపై తన కున్న చిత్తశుద్ధిని చాటుకోవాలని సంచారముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడినల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ షేక్ మౌలాలి అన్నారు. మంగళ వారం మాడ్గులపల్లి మండల కేంద్రం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచినప్పటికీ రాష్ట్ర మంత్రి వర్గంలో నేటికీ ముస్లిం సామ జిక వర్గానికి స్థానం కల్పించకపోవ డం శోచనీయమన్నారు. విద్య ఉపాధి ఉద్యోగ సామజిక రాజకీయ రంగాలలో అత్యంత వెనకబడి ఉన్న ముస్లిం మైనార్టీలను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలంటే ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి రాష్ట్ర మంత్రి వర్గంలో ఉండితీరాలన్నారు. ముస్లిం ల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల సాధన కొరకు శాసనమండలిసభ్యు లు విద్యావంతులు, సామాజిక వేత్త అమిర్ అలీ ఖాన్ ను తెలంగాణ మంత్రి వర్గం లోకి తీసుకోని కాంగ్రెస్ పార్టీకి ముస్లింల పై ఉన్న చిత్తశుద్ధిని చాటు కోవాలని ఆయన కోరారు. ఈవిషయమై సంచార ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఉమ్మడి నల్లల్లగొండ జిల్లాకు ప్రతి నిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి, లతో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధి లోని ఎమె ్మల్యేలు, ఎమ్మెల్సీ ్లలు, కార్పొరే షన్ చెర్మన్ లు,ఇతర పెద్దలను కలిసి వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.



# కామ్రేడ్ పి.డి.ఎస్.యు లింగయ్య కు విప్లవ జోహార్లు

**సూర్యాపేట టౌన్,మే 27(ప్రజాజ్యోతి):**విద్యార్థి హక్కులకై అవిశ్రాంతంగా ఉద్యమించి,పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన కామ్రేడ్ వీరబోయిన లింగయ్య అకాల మరణం ప్రగతిశీల విద్యార్థి,యువజన ఉద్యమాలకు తీరని నష్టం ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి మాట్లాడుతూ,విద్యార్థి హక్కులకై అవిశ్రాంతంగా ఉద్యమించి,పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన కామ్రేడ్ వీరబోయిన లింగయ్య అకాల మరణం ప్రగతిశీల విద్యార్థి,యువజన ఉద్యమాలకు తీరని నష్టం సూర్యాపేట జిల్లా విప్లవ విద్యార్థి ఉద్యమ చరిత్రలో నీకంటూ ఓ పేజీ రాసుకున్నావు, అసమానతలు లేని నూతన సమాజంకై విప్లవోద్యమాన్ని ఉగ్రూతలూగించిన జన్ను బాయ్ పుట్టిన గడ్డపైనే జన్మించి కామ్రేడ్ జన్ను స్ఫూర్తితో విప్లవోద్యమం వైపు అడుగులు వేశావు. విద్యార్థి నాయకుడిగా కుల, మత రహిత సమాజం కోసం, దోపిడీ లేని, ఒక మనిషిని మరో మనిషి దోచుకోవడానికి వీలులేని సమాజం కోసం జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వామ్యం అయ్యావు.పీడిత ప్రజల విముక్తి పోరులో ఎర్రజెండానే ఏకైక మార్గంగా భావించి




నమ్మిన విలువల కోసం పనిచేశావు, పాలకుల ప్రలోభాలకు తలవంచకుండా ప్రశ్నించే తత్వానికి పదును పెట్టాడు.నీ లక్ష్యం పరిపూర్తి కాకుండానే పుట్టెడు సోకాన్ని ఉద్యమ సహచరులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మిగిల్చి నిష్క్రమించావు.అమరుడా ఓ లింగన్న నీఆశయ సాధనకై కడవరకు విప్లవ కమ్యూనిస్టుగా దోపిడి రహిత సమాజంకై ఉద్యమిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు మందడి శ్రీధర్, పవన్ మహేష్ నవీన్ వినయ్ రాకేష్ భరత్ ప్రవీణ్ కిరణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అటవి భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

**- వన మహొత్సవం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి**

**- జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 27(ప్రజాజ్యోతి):**వన మహొత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ కన్వీనర్ గా జరిగిన వన మహొత్సవం, అటవీ రక్షణ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ,జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు లతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ అలాగే డి ఆర్ డి ఏ కలిసి 50.4 లక్షలు, అటవీ శాఖ 2.3 లక్షలు, మున్సిపాలిటీలు 1.3 లక్షల మొక్కలు మొత్తం 54 లక్షల మొక్కలు నాటెందుకు సిద్ధం చేశారని తెలిపారు.పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ 25.87 లక్షల మొక్కలు, మున్సిపాల్టీలు 15 లక్షల మొక్కలు, రెవిన్యూ 1 లక్ష మొక్కలు,హెల్త్ అండ్ మెడికల్ డిపార్ట్మెంట్ వారు 22,500,పోలీస్ శాఖ వారు 27000,ఇండస్ట్రీస్ 16000,సోషల్ వెల్ఫేర్ 7000,బీసీ వెల్ఫేర్ 10000,ట్రైబల్ వెల్ఫేర్ 4000,మైనార్టీ వెల్ఫేర్ 7000,ఆర్ అండ్ బి 15000,ఎక్సైజ్ శాఖ వారు 2 లక్షలు ఇలా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఎక్సైజ్ శాఖ వారు ఈత వనాలను సొసైటీల ద్వారా వారికి ఇచ్చిన స్థలాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా ఒక రోజు పెద్ద మొత్తంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రముఖ రోజులలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సరిపడే స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం మొదలైనందున జూన్ 10 లోపే మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు ప్రజలకు ఉపయోగపడే ఉసిరి, మునగ, కరివేపాకు లాంటి మొక్కలను అలాగే ఔషధ మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు మొక్కలు నాటిన రోజు నుండి చెట్లకి నీళ్లు పోసేందుకు పాదులు చేయాలనీ, ఎరువు వేయాలని, ప్రతిరోజు నీళ్లు పెట్టాలని, మొక్కలకి చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు తెలిపారు.తదుపరి అటవీ రక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూములు ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వు ఫారెస్ట్, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవిన్యూ, పోలీస్,అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ రక్షించుకోవాలని సూచించారు.ప్రతిరోజు అటవీ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యాటనలు చేసి కబ్జాలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.రెవిన్యూ అధికారులను సమన్వయం చేసుకుంటూ అటవీ అధికారులు డిఫారెస్ట్ భూముల హద్దులు,అటవి భూముల హద్దులు పక్కాగా గుర్తించాలని సూచించారు.తదుపరి జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు అటవీ క్షేత్రస్థాయి పర్యటన చేసేటప్పుడు,సర్వే చేసేటప్పుడు,భూ సేకరణ సర్వే చేసేటప్పుడు,పంచానామ చేసేటప్పుడు పోలీస్ శాఖ వారికి సమాచారం అందిస్తే బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అటవీ శాఖ భూములు కబ్జాకి గురైనప్పుడు అటవి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తే తమకి తప్పకుండా సమాచారం అందించాలని అటవీ భూములు కబ్జా చేసేందుకు ఉపయోగించే జెసిబి లు,ట్రాక్టర్లు,డోజర్ల లపై బైండొవర్ విధిస్తామని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలకి సంబంధించిన స్థలాలు,భూములను జూన్ 3 నుండి మండలాలలో జరిగే భూభారతి రెవిన్యూ సదస్సులు లలో రికార్డులలో అప్డేట్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కార్యాలయం సంబంధించిన ఎకౌంటును,పథకాల వారీగా వచ్చిన నిధులు వివరాలను తమకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తమ శాఖకు చెందిన పనుల పురోగతిని పర్యవేక్షించాలని, అధికారులు ఎప్పటికప్పుడు టూర్ డైరీ ని తమకు సమర్పించాలని, జనాలతో తమ శాఖపై ఉన్న అభిప్రాయాలను తెలుసుకోవాలని, పనులు నాణ్యతగా వేగవంతంగా జరిగేలా కిందిస్థాయి అధికారులపై పర్యవేక్షించాలని,ఎక్కడైనా తప్పు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు,ఆర్డీఓ లు వేణు మాధవ్,సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిపిఓ యాదగిరి,డి ఈ ఓ అశోక్,సీపీఓ కిషన్, డి ఐ ఈ ఓ భాను నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్ నాయక్, దయానద రాణి, జగదేశ్వరరెడ్డి, అబ్కారి సుపారీటడెంట్ లక్ష్మ నాయక్,జిల్లా పశుసంవర్ధన అధికారి శ్రీనివాస్,ఇండస్ట్రీస్ మేనేజర్ సీతారాం నాయక్,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,ఎఫ్ ఆర్ ఓ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**కోదాడ టౌన్ ,మే 27 (ప్రజా జ్యోతి):** కోదాడ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం మార్కెటింగ్ అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించాలని కోదాడ ఎం ఎల్ ఏ పద్మావతి రెడ్డి సూచించారు. మంగళవారం కోదాడ మార్కెట్ కమిటీ లో కమిటీ అభివృద్ధి పై మార్కెటింగ్ శాఖ అధికారులు, పాలకవర్గం తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఎల్ ఏ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహకారం అందించనున్నట్లు తెలిపారు. మార్కెటింగ్ శాఖ అధికారులు అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ , వైస్ ఛైర్మన్ బషీర్, పాలక వర్గ సభ్యులు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు లక్ష్మీబాయి, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శర్మ, సెక్రెటరీ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**కోదాడ టౌన్ ,మే 27 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని కోదాడ ఎం ఎల్ ఏ పద్మావతి రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ, సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిని ఆదుకునేందుకు సీ ఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని అన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకం తో పేదింటి ఆడపిల్లల వివాహాలకు తోడ్పాటు అందుతున్నదన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 157 సీ ఎం రీలీఫ్ ఫండ్ చెక్కుల తో 50 లక్షల 43, 500, 24 కళ్యాణ లక్ష్మీ చెక్కులు తో 24 లక్షల 2, 784 చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఆర్ డీ వో సూర్యనారాయణ, రెవెన్యూ అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మెమో పోయినది

**గరిడేపల్లి,మే 27(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలం శీతల తండా గ్రామానికి చెందిన గుగులోతు అంజి తండ్రి కొట్యా గత వారం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తుండగా మార్గమధ్యలో అతని పదవ తరగతి మెమో పోయినది దొరికినవారు దయచేసి సంప్రదించగలరు సెల్. 9515402477 తగిన పారితోషికం అందించబడును.

## నిరూపిస్తే దేనికైనా సిద్ధం



**కోదాడ టౌన్, మే 27 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు వస్తున్న వార్తలు అ వాస్తవాలు అని మాజీ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల కొండయ్య లు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1983లో 446/ఆ సర్వే నెంబర్ లో కనగాల నరసింహయ్య కు చెందిన నాలుగెకరాల 30 కుంటలు భూమినీ ఇందిరమ్మ కాలనీకి అధికారులు భూ సేకరణ చేశారు. అలాగే కనకాల వెంకటేశ్వరరావు నాలుగు ఎకరాల 30 కుంటలు భూమి ఉండగా అందులో మూడు ఎకరాల ఆరు కుంటలు భూమిలో కాలనీవాసులు ఏడు ఎకరాల 36 కుంటల్లో ఇండ్లు నిర్మించుకు న్నారు. మిగిలిన ఎకరం 24 కుంటలు ధరణి, భూ భారతిలో కనగాల వెంకటేశ్వర్లు పేరుతో వస్తుంది. ఆ భూమిని కొంతమంది కబ్జా చేసేందుకు చూస్తున్నారు. మా భూమి నీ మేము బాగు చేసుకుం టున్న ఆపడం ఏంటినీ ప్రశ్నించారు. మాపై వస్తున్న వార్తలు ఆ వాస్తవం అని ఖండించారు. దీనినీ తప్పని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. అంతేకాకుండా భూమిని కూడా వదిలేస్తామని తెలిపారు.

# రైతు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలి



**నాంపల్లి, మే,27(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అందించే రైతు కార్డుల దరఖాస్తు కొరకు నాంపల్లి మండలం రైతులందరూ మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ అధికారి రైతు వేదికల వద్దకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు. ఇట్టి దరఖాస్తుకు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ నెంబరు లింక్ కాబడిన ఫోన్ నంబర్ వెంట తెచ్చుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రభుత్వ పథకాలకు రైతు కార్డు ఆధార్ కార్డుకు అనుసంధానమై ఉపయోగ పడుతుందని తెలిపారు. రైతు యొక్క వివరాలు 11 అంకెలతో కలిగిన ఈ కార్డును ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అనంతగిరిలో బిజెపి నేతల "తిరంగా యాత్ర"



**అనంతగిరి, మే 27(ప్రజా జ్యోతి)** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన తిరంగా యాత్ర కు ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలతారెడ్డి మరియు సూర్యాపేట జిల్లా తిరంగా యాత్ర కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు మరియు బిజెపి కోదాడ నియోజకవర్గ సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, మల్లె బోయిన వెంకటేష్ యాదవ్, సాతులూరి హనుమంతరావు, తాళ్ళ నరేందర్ రెడ్డి ,కొండా హరీష్ గౌడ్, వెంకట్ నర్సయ్య ,వై . రామారావు, పి రామారావు, సిద్దయ్య, యాకూబ్, వెంకటేష్ నాయక్, వీరేంద్రనాయక్, నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు ఈ తిరంగా యాత్ర మండల కేంద్రంలో రామాలయం నుండి చౌరస్తా వరకు చేసినారు ఈ కార్యక్రమానుద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ ఈ దేశం ఈ రోజున ఈ విధంగా సుభిక్షంగా ఉందంటే మన సైనికుల యొక్క కృషిని వారి యొక్క జీవితాన్ని పణంగా పెట్టి భారత్ ని విజయదిశలో పయనిచ్చే విధంగా కృషి చేసినారని మరియు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి జిల్లా తిరంగా యాత్ర కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గతంలో ప్రపంచ దేశాలు మధ్య అనేక యుద్దాలు జరిగినాయి భారత్ చైనా మధ్య, భారత్ పాకిస్తాన్ మధ్య, రష్యా ఉక్రెయిన్ మధ్య, అమెరికా వియత్నాం మధ్య, ఇజ్రాయిల్ గాజా మధ్య యుద్ధాలు నడిచిన కానీ ఎక్కడా కూడా లక్ష్యం చేరుకోలేదు ఏ దేశం కానీ ఈరోజున భారత్ ప్రపంచ దేశాల ముందు ఏదైతే ఏజెండా చూపించిందో అదే ఉగ్రవాదం నిర్మూలన విషయముపై తన ఏజెండాను సిందూర్ ఆపరేషన్ ద్వారా సాధించింది ఈ రోజున భారత్ యుద్ధనీతి దౌర్యనీతి రాజనీతి ముందు ప్రపంచ దేశాలు హర్షం వెల్లబుచ్చినాయి అన్నారు మరియు అమర వీర జవాన్లకు వందనం చేసారు ఈ కార్యక్రమంలో చాలామంది జాతీయవాదులు దేశభక్తులు పాల్గొని విజయవంతం చేసినారు

## వరికి ప్రత్యామ్నాయం గా ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి విస్తరణ వ్యవసాయఅధికారి అన్వేష్



**అనంతగిరి, మే 27(ప్రజా జ్యోతి)** వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ కోరారు. మండల పరిధిలోని త్రిపురారం గ్రామం లో ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపా యలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బు లు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదా యకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవ చ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో పతం జలి ఆయిల్ పామ్ క్షేత్ర సహాయకులు మట్టపల్లి నరేష్ గౌడ్,పలువురు రైతులు పాల్గొన్నారు.

# కోదాడ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చెయ్యండి. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్, మే 27 ( ప్రజా జ్యోతి):** కోదాడ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కి కొత్త ఆలోచనలు కొత్త టెక్నాలజీలతో సంబంధిత మార్కెటింగ్ అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూచించారు. మంగళవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యాడ్ ను ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి పరిశీలించారు అనంతరం మార్కెట్ అభివృద్ధి పై మార్కెటింగ్ శాఖ అధికారులు, పాలకవర్గం సభ్యుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహకారం అందించనున్నట్లు తెలిపారు.మార్కెటింగ్ శాఖ అధికారులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు . అమ్మకదారులు కొనుగోలుదారులు సంతలోనే వ్యాపారాలు చేసుకోవాలని మార్కెట్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు ఈ సమావేశంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,వైస్ చైర్మన్ బషీర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు లక్ష్మీబాయి, జేడీమ్



శ్రీనివాస్ ఎస్ ఈలక్ష్మణ్ డి ఈ ఈ రవీందర్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శర్మ, సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ రాహుల్ సిహెచ్ సూర్యం వీరబాబు వెంకటరెడ్డి వెంకటేశ్వర్లు నాగవేను మణెమ్మ శ్రీను శ్రీనివాస్ కోటయ్య అమర్ సింగ్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిలుక ప్రవీణ్ పై చర్యలు చేపట్టాలంటూ అధికారులకు ముస్లిం ఉలేమాల వినతి




**మిర్యాలగూడ, మే 27, ( ప్రజాజ్యోతి ):-** ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ యూ ట్యూబ్ లో ప్రసారం చేసి ముస్లింల మనోభావాలను దెబ్బ తీసిన చిలకా ప్రవీణ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, యు న్యూస్ యూ ట్యూబ్ చానెల్ ను రద్దు చేయాలని కోరుతూ మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖరరాజుకు, సబ్ కలెక్టరేట్ డిప్యూటీ తహశీల్దార్ చాంద్ కు మంగళవారం సమర్పించిన వినతిపత్రంలో మిర్యాలగూడ జమైతే ఉలేమా నియోజకవర్గ బాధ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యు న్యూస్ ఛానల్ లో చిలుకా ప్రవీణ్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ అతని యూట్యూబ్ ఛానల్ ని రద్దు చేయాలని కోరుతూ అతని మీద 295 సెక్షన్ కింద అతనిపై తీసుకోవాలని కోరారు. అతను భారత రాజ్యాంగంలోనీ ఆర్టికల్ 25, 26, 28 ను ధిక్కరించారని ఆరోపించారు. ఇలాంటి వారితో, ఇలాంటి చానెల్ తో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల, మతాల మధ్య వర్గ వైషమ్యాలు సృష్టించేలా ఉన్నాయనీ వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉలేమా నియోజకవర్గ బాధ్యులు మౌలానా వలియుల్లా, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ ఉమర్ అఖిల్, ముఫ్తీ సలీం, ముఫ్తీ నజ్మద్దీన్, మౌలానా అబ్దుల్ మన్నాన్, మౌలానా అతాఉర్రహమాన్, అమీర్ షరీఫ్, ఎఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బిఎంపి పట్టణ అధ్యక్షుడు మొహసిన్, మర్కజ్ పాషా, మస్తాన్

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం



## - నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి


**నిడమనూరు ,మే27 (ప్రజాజ్యోతి):** .కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. మంగళవారం నిడమనూరు మండలంలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ 89 మంది చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథులు గా హాజరై వాడ ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని వారన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా 89 లక్షల 10,వేల324లు చెక్కులను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇల్లు లేని పేదలకు విడతల వారీగా ఇండ్ల నిర్మాణానికి రుణాన్ని అందిస్తుంది అన్నారు. ప్రతి పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చాకచక్యంగా పనిచేసి ప్రజలకు పథకాలు అందే విధంగా కృషి చేస్తుందన్నారు. సన్నబియ్యం పథకంతో ప్రతి పేదవాడు తృప్తికరంగా భోజనం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిబద్ధతతో నీతి నిజాయితీగా ఎటువంటి అవకతవకలు లేకుండా పని చేస్తుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దొంగ హామీలు ఇచ్చి కాలం వెలుబుచ్చుకుందన్నారు . 2018లో రైతుబంధు ఎన్నికల స్టంట్ గా పంపిణీ చేసి ఓట్లు దండుకుందని ఎద్దేవా చేశారు. 1996 లో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసిన పట్టాలను పంపిణీ చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాన్ని ఎవరు అమ్మటానికి కొనడానికి వీలు లేదన్నారు. అప్పుడు కొంతమంది పట్టాలు తీసుకొని వారికి ప్రభుత్వం ఇప్పుడు పంపిణీ చేసినట్లు తెలిపారు. నిరుద్యోగులకు సుమారు



లక్ష ఉద్యోగాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. జూన్ 15 వరకు రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్,కొండాశ్రీనివాస్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పసుపులేటి సైదయ్య నాయుడు, ఎంపిడిఓ భువనగిరి రమేష్,డిటి రాజిరెడ్డి, సందీప్ అనిల్, మల్లికార్జున, మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,మోసాల శ్రీను, మెరుగు శ్రీనివాస్,చెరక శ్రీను, గుంటిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు రూపని కృష్ణయ్య ,మహమ్మద్ జానీ పాషా, సిరిశాల యాదగిరిలు, బత్తుల అశోక్, బత్తుల యాదగిరి, నరేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ డిఇఓ గుట్టురట్టు

- బయటపడ్డ బడి దొంగలు
- విధులకు దుమ్మా కొడుతున్న పంతుళ్లు
- దుమ్మా మాస్టర్ లకు అండగా డీఈవో
- పలు ఉద్యోగ సంఘాలు ఆగ్రహం
- పోలేపల్లి హెడ్ మాస్టర్ సామ్యా నాయక్ సస్పెండ్




**నల్లగొండ టౌన్ మే 27 ( ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లాలోని బడి దొంగల వ్యవహారం బయటపడింది. సంవత్సరాలకు కొద్దిగా విధులకు దుమ్మా కొడుతూ జిల్లా అధికారుల అండదండలతో తన వేతనాన్ని అందుకుంటుంది. ఈ దుమ్మా కొడుతున్న మాస్టర్లకు డీఈఓ అండగా ఉంటున్నాడని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆ అధికారి అండదండలతో జిల్లాలో బడిపంతులు రెచ్చిపోతున్నారు. ఈ వ్యవహారం నల్లగొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి పాఠశాలలో చోటు చేసుకుంది.వివరాలలోకి వెళ్తేనల్లగొండ జిల్లా లో విద్యావ్యవస్థ భ్రష్టుపడుతోంది. పిల్లల జీవితాలను తుంగలో తొక్కుతూ ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.తాజాగా చందంపేట మండలంలో ఓ మహిళా ఉపాధ్యాయురాలు గత సంవత్సరం జులై నుండి విధులకు హాజరుకాకుండా తన పలుకుబడితో నెలనెలా రూ.79వేలకు పైగా వేతనాన్ని అందుకుంటున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చందంపేట మండలం పోలేపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కొర్రతండా పాఠశాల విద్యార్థులు లేక మూతబడింది. ఈ పాఠశాలలో పని చేస్తున్న ఓ ఉపాధ్యాయురాలిని అక్కడి నుంచి ఎక్కడికి బదిలీ చేయకుండా ఉండడంతో ఆమె విధులకు హాజరుకాకుండా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉంటోంది.ఆ మహిళా ఉపాధ్యాయురాలు చందంపేట మండలంలో ఎక్కడ విధులు నిర్వహిస్తుందో మండలంలో పనిచేసే ఏ ఉపాధ్యాయులకు తెలియక పోవడం గమనార్హం.విధి నిర్వహణలో కనిపించని ఓ ఉపాధ్యాయురాలు ఎక్కడా పని చేయకున్నా నెలనెలా రూ.79 వేలకు పైగా వేతనం అందుకుంటోంది. సహజంగా ఉపాధ్యాయులకు చెందిన జీతాల బిల్లును ప్రతినెల చివరివారంలో ఎస్ టి ఓ కు పంపిస్తారు. కానీ ఈ ఉపాధ్యాయురాలి వేతనాన్ని మాత్రం నెల దాటిన తర్వాత సప్లమెంటరీ బిల్లును చేసి వేతనాన్ని డ్రా చేస్తున్నారు. పలుమార్లు ఇలా డ్రా చేస్తుండడంతో అనుమానం వచ్చిన పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు సైతం ఈ విషయమై ఆరాతీయగా అసలు ఆమె మండలంలో విధులు నిర్వరించడం లేదని తెలిసి అవాక్కు అయ్యారు. అసలు విధులకు హాజరుకాని ఉపాధ్యాయురాలు తనపై అధికారులతో ఒప్పందం కుదుర్చుకొని సగం వేతనం తాను తీసుకుంటూ, మిగిలిన వేతనాన్ని పై అధికారులకు అందిస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్లే ఎంఈవొ పై, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పై ఇప్పటివరకు సదరు ఉపాధ్యాయురాలిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఆ ఉపాధ్యాయురాలు సుల్తానా కు మద్దతుగా చందంపేట ఇన్ ఛార్జ్ ఎంఈవో సామ్యా నాయక్ పూర్తి సహకారం అందిస్తున్నాడని ఎంఈఓ వ్యవహారం పై డీఈవో



బిక్షపతికి ఉపాధ్యాయ సంఘాలు ఫిర్యాదు చేశాయి. ఆ అధికారి పిర్యాదు ను పట్టించుకోకుండా సామ్యా నాయక్ ను భుజాన వేసుకుని తిప్పుకుంటున్నాడని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీంతో డీఈవో భిక్షపతి వ్యవహారంపై పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకుని డిఇఓ హైడ్రామా ల నడుమ పోలేపల్లి హెడ్ మాస్టర్ సామ్యా నాయక్ కు ను సస్పెండ్ చేశారు.డీఈవో అవినీతి వ్యవహారం పై ఉన్నత అధికారులు విచారణ చేపడుతున్నారు.

## అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ

**తనిఖీలు పకడ్బందీగా చేయాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.**

**తెలంగాణ రాష్ట్రం లోకి అక్రమంగా సన్న వరి ధాన్యం తీసుకురావోద్దు.**

**ఆవులు, ఎద్దులు అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**

**జిల్లా ఎస్పీ నరసింహ**




**కోదాడ ప్రతినిధి, మే 27 (న్యూస్ తెలంగాణ):**కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 65 పై రామపురం స్బు రోడ్డు వద్ద ఉన్న తెలంగాణ ఆంధ్రా రాష్ట్రాల అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆకస్మికంగా ఈరోజు తనిఖీ చేశారు. వాహనాల తనికి పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. చెక్ పోస్ట్ ల నందు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సన్నరకం వరి ధాన్యం, అక్రమ మద్యం, గాంజా, పిడిఎస్ బియ్యం లాంటివి అక్రమంగా రవాణా జరగకుండా పని చేయాలని, అక్రమ రవాణాను నిరోధించాలని ఆదేశించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. అలాగే సన్నరకం వరి, మద్యం, ప్రభుత్వ పంపిణీ బియ్యం, పశువుల అక్రమ రవాణా జరగకుండా నిరోధించడం కోసం, అనుమానిత వ్యక్తులు జిల్లాలోకి రాకుండా ఉండడం కోసం జిల్లాలో పోలీస్, రెవెన్యూ, అగ్రికల్చర్, పశు వైద్యాధికారులు, పంచాయితీరాజ్ అధికారులతో కలిపి ఆరు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి పోలీసు సిబ్బంది మూడు విడతల్లో 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా పశు వుల అక్రమ రవాణాకు పాల్పడిన, కబేళాలకు తరలించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అవసరాల కోసం అవులు, ఎద్దులు రవాణా చేస్తే ఎక్కడి నుండి రవాణా చేస్తున్నారో సంబంధిత పశు వైద్యాధికారి అనుమతి తప్పనిసరిగా ఉండాలి అన్నారు. అనుమతులు ఉన్నప్పటికీ పశువులు ఇబ్బంది పడే విధంగా గాయాలయ్యే విధంగా వాహనాల్లో పరిమితికి మించి రవాణా చేయవద్దని కోరారు.ఈ తనిఖీల నందు ఎస్పీ వెంట కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, ఎస్సై అనిల్, చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

# జూన్ 3 నుండి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు

**ఇందిరమ్మ ఇండ్ల సామగ్రి కొనుగోలుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు**

**నకిలీ విత్తనాలు అమ్మే వారిపై**

**పి డి ఆక్ట్ నమోదు**

**వ్యవసాయ సీజన్ ముందే ప్రారంభమైనందున**

**కార్యాచరణ ప్రణాళిక ముందుకు తీసుకురావాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశం**

**నల్గొండ మే 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ధాన్యం సేకరణ ,వ్యవసాయ సీజన్ సంసిద్ధత ,భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి రెవెన్యూ మంత్రి పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ దాన్యం సేకరణ విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్లను, అధికారులను అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని, మిగిలిపోయిన 10% ధాన్యం సేకర లో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా సేకరించాలన్నారు. ధాన్యం కొనుగోలులో భాగంగా, 12,184 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామని, జిల్లా కలెక్టర్లు గత సంవత్స రం, అంతకు ముందు సంవత్సరం దాన్యం సేకరణ, చెల్లింపుల వివరాలతో పాటు, ఈ సంవత్సరం చేసిన ధాన్యం సేకరణ, చెల్లింపుల పై ఎప్పటికప్పుడు బులిటిన్లను మీడియాకు తెలియజేయాలని, ఎవరైనా ధాన్యం సేకరణ పై తప్పుడు ప్రచారం చేస్తే అవసరం అయితే పోలీసు కేసులు పెట్టాలన్నారు. ధాన్యం ఉంచేందుకు అవస రమైతే స్థానిక గోడౌన్లను అద్దెకు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు మిల్లర్లను పర్యవేక్షిస్తూ ధాన్యం సేకరించాలని తెలిపారు. వానకాలం సీజన్ ముందే ప్రారంభమైనందున అందుకు తగ్గట్టుగానే ప్రణాళికలో మార్పులు చేసి ముందుకు తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో మంగళవారం నాటికి 29 శాతం అధిక వర్షపాతం నమోదయిందని తెలిపారు. గడచిన సంవత్సరాలలో వాడిన ఎరువులు, విత్తనాల వివరాలను ఆధారంగా చేసుకుని ఈ సంవత్సరం ఎంత ఎరువులు, విత్తనాలు కావాలో ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, అవసరమైతే ఇంకా ఎక్కువగా నిలువ ఉంచుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఎవరైనా ఎరువులు, విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్ చేస్తే గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ విత్తనాల కొరత లేకుండా చూడాలని, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, నకిలీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారి జాబితా తయారుచేసి వారిపై పిడి యాక్టు నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జూన్ 3 నుండి 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. మొదటి విడతన చేపట్టిన నాలుగు పైలెట్ మండలాలలో జూన్ రెండున సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ చట్టాల సరళీకరణతో పాటు, సవరించడం భూ భారతి రైతులకు చుట్టంగా మారిందన్నారు. మరోసారి రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజాపాలన మాదిరిగానే ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. జూన్ 3 నుండి 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. ఇందుకుగాను ఇన్చార్జి మంత్రులతో మాట్లాడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కగా అమలు చేయాలని, అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీని వేయాలని, మేస్త్రి చార్జీలు, క్రషర్ స్టోన్, ఇసుక, ఇటుక ధరల నిర్ణయానికి ఈ కమిటీలు పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను



ఉచితంగా ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి ఇది అందుబాటులో ఉండేలా చూడాలని, ఇసుకను ఇతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రింగ్ యూనిట్లకు, ఇటుక యూనిట్లకు రుణాలు ఇప్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు యాప్ లో అప్డేట్ చేయాలని, తక్కువ ఖర్చుతో నూతన సాంకేతికతను వినియోగించి ఇందిరమ్మ ఇండ్లు పూర్తిచేయాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు అన్ని మండల కేంద్రాలలో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని, ముఖ్యంగా సంతలు జరిగే చోట ఇందిరమ్మ ఇండ్లపై ఫ్లెక్సీలు, కరపత్రాలు వేయించాలని అన్నారు. ఈ నెల 29,30 తేదీ లలో ఇన్చార్జి మంత్రులు జిల్లాలను సందర్శించి పై నాలుగు సమస్యలపై నివేదిక తయారుచేసిసమర్పించాలని, జూన్ ఒకటో తేదీన వీటిపై సమీక్షించడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర పాలసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయా అంశాలపై మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్రస్థాయి నుండి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, తదితరులు హాజరుకాగా, జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవిన్యూ అదన కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తదితరులు హాజరయ్యారు.